Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్


The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 20 బుధవారం సంపుటి : 28 సంచిక : 273


## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సిఐ సుబ్బారావు





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 19): పట్టణంలో స్థానిక జవహర్ కాలనీ లోని సాధన డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కొందరు కేటుగాళ్లు దొంగ వెబ్ సైట్లు ప్రారంభించి ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ , వాట్సాప్ గ్రూపులలో లింకులను ఓపెన్ చేసి నేరాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇటీవల కాలంలో ఈ సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ప్రధానంగా వివిధ ఉద్యోగాలు చేసేటువంటి వారు విద్యార్థులు ఈ సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదు బాబు, టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ ఎం రాజమోహన్ రావు, సాధన కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డివిజన్ స్థాయి బంగారు బాలోత్సవాల పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 19): జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలోని బంగారు బాల్యం బాలోత్సవాల లో భాగంగా వ్యాసరచన, వాక్చాతుర్యం, చిత్రకళ, డ్రాయింగ్, లోగో, నినాదాలు పోటీలలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2లో

# ఏబీవీపీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్







అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 19):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)ఆధ్వర్యంలో మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి పురస్కరించుకొని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లలితా శ్రీనివాస్, లావణ్య నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ నేటి యువత అంతా కూడా సెల్ఫోన్ మాయలో పడి వాళ్ళ యొక్క జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారని, అలాగే ఆ సెల్ ఫోన్ ఎడిట్ అయిపోయి మీ యొక్క సమయాన్ని వృధా చేయకుండా మీయొక్క జ్ఞాపకశక్తిని పెంచుకోవాలని తెలియజేశారు. అలాగే ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలని తెలుసు మిమ్మల్ని మీరు కాపాడుకునే విధంగా మీరు 2లో

## జర్నలిస్టు ల సంక్షేమం కోసం నిరంతర కృషి - జాప్ ఆవిర్భావ వేడుకల్లో వెంకారెడ్డి



అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 19): జర్నలిస్టుల సంక్షేమానికి జాప్ యూనియన్ నిరంతరం కృషి చేస్తూనే వుంటుందని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర నాయకులు దగ్గుమాటి వెంకా రెడ్డి అన్నారు.జాప్ యూనియన్ 32వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఒంగోలులో జాప్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకారెడ్డి మాట్లాడుతూ పెండింగులో వున్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను వెంటనే మంజూరు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అక్రిడేషన్లను కోత పెట్టకుండా అందరికి మంజూరు చేయాలని, ప్రైవేటు విధ్యా సంస్థల్లో జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం రాయితీ అందించేలా చూడాలని, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ని మరింతగా అభివృద్ధి పరచాలని, బస్సు, రైల్వే పాసులను సకాలంలో అందేలా ప్రభుత్వం చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాప్ నాయకులు కళాంజలి సుబ్బారావు, శ్రీనివాస రావు,చింతం మస్తాన్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివిజన్ స్థాయి బంగారు బాలోత్సవాల పోటీలు

మొదటి పేజి తరువాయి

ఉప విద్యాధికారి సామ్యూల్ జాన్  పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు విధివిధానాలు వివరించారు. మొత్తం ఆరు విభాగాలలో పోటీలు నిర్వహించగా ఒక్కొక్క విభాగం నుంచి ముగ్గురిని విజేతలుగా ప్రకటించారు. వాక్చాతుర్యం (ఎలక్యూషన్ ) నుంచి వై వి టి చంద్రిక బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురం ప్రదమ బహుమతి, కె శ్రీనివాసులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం ద్వితీయ బహుమతి, వి జోషిత జిల్లా పరిషత్ పాఠశాల పెద్దారవీడు తృతీయ బహుమతి గెలుపొందారు.వ్యాసరచన పోటీలలో ఎస్ కె వి మెహేన్ జి.హెచ్. యస్. పొదిలి ప్రథమ బహుమతి. ఎస్.కె సుల్తానా బేగం, .జి.జే.సి.తురిమెళ్ళ ద్వితీయ బహుమతి. కె రామ్ చరణ్ తేజ ఎ.పి.మోడల్ స్కూల్ రాచర్ల  తృతీయ బహుమతి గెలుపొందారు.చిత్ర కళ పోటీలో. కె జాన్ డేవిడ్ సెంటెన్సెస్ స్కూల్ మొదటి బహుమతి, బి శృతి కేజీబీవీ పుల్లలచెరువు ద్వితీయ బహుమతి, జి ప్రవీణ్ కుమార్ జడ్.పి.హెచ్.స్ అంబవరం తృతీయ బహుమతి గెలుపొందారు.డ్రాయింగ్ పోటీలో. యు ఓబులమ్మ గవర్నమెంట్ హై స్కూల్ కంభం ప్రథమ బహుమతి, కె సులోచన ఆల్ఫా స్కూల్ పొదిలి ద్వితీయ  బహుమతి, ఎస్ పల్లవి చైతన్య హై స్కూల్, ఎర్రగొండపాలెం తృతీయ బహుమతి గెలుపొందారు. లోగో పోటీలో అంకిత ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ రాచర్ల ప్రదమ బహుమతి, బి నాగమణి కేజీబీవీ పుల్లలచెరువు ద్వితీయ బహుమతి, జె మధురిమ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల మార్కాపురం తృతీయ బహుమతి గెలుపొందారు. నినాదాల పోటీ. షేక్ ఆయేషా జడ్.పి.హెచ్.ఎస బాలికలు కనిగిరి ప్రదమ బహుమతి,  ఎం మమత జడ్.పి.హెచ్.ఎస్ బొమ్మలాపురం ద్వితీయ బహుమతి, ఎస్ నందిని జడ్.పి.హెచ్.స్ చిన్న ఉప్పలపాడు తృతీయ బహుమతి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రాందాస్ నాయక్. టి.శ్రీనివాసులు. ఏ. శ్యామ్ సుధాకర్, ఎన్. వెంకటేశ్వర్లు,కె. గౌతం బాబు, ఒద్దుల రవి శేఖర్ రెడ్డి, షేక్. అమిర్ భాష, షేక్. మునీర్ భాష, ఆర్. రంగాచారి, ఎస్. భాస్కర్ రెడ్డి, ఏ. ప్రభాకర్ రెడ్డి, , ఓ. వెంకట వీరారెడ్డి, జి. లక్ష్మి రమేష్ బాబు, బి. రత్నరాజు, వి. సక్రు నాయక్ విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్

మొదటి పేజి తరువాయి

తయారవ్వాలని తెలియజేశారు. లావణ్య మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్య శక్తిని పెంచుకోవాలని అలాగే  సైకలాజికల్ గాఎదురయ్యే వాటిని మనం ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ నగర్ కార్యదర్శి పవన్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు రంగనాయకులు, అనిల్  పాల్గొన్నారు.




## రోడ్డు దుస్థితి  పట్టించుకునే నాథుడే లేరా?



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 19): మండలం లోని గిద్దలూరు అర్బన్ కాలనీ పవర్ సబ్ స్టేషన్ రోడ్, కాలనీ లో పల కొన్ని రోడ్లు పూర్తిగా నీళ్లమయమైంది. ప్రజలు నడవడానికి, చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉంది. మోటర్ సైకిల్స్ పై నడపడం ఈ రోడ్లలో చాలా కష్టముగా ఉన్నది. మోటర్ సైకిల్స్ అయితే ఇండ్లకు దూరంగా బురద లేని దగ్గర రాత్రిపూట పెట్టు కోవలసి వస్తున్నది.  అర్బన్ కాలనీ వాసుల మొర విని ఆలకించి కాలనీకి సిమెంట్ రోడ్లు మంజూరు చేయవలసినదిగా కాలనీ వాసులు, అధికారులకు విన్నవించుకున్నారు.

## సి ఆర్ టి లుగా మార్పు చేయాలని గురుకులం ఔట్ సోర్సింగ్ టీచర్ల వినతి



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 19): గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల, కళాశాల నందు ఔట్ సోర్సింగ్ విధానంలో దశాబ్దకాలం పైగా జిల్లా వ్యాప్తంగా విధులను నిర్వహిస్తున్న తమను సి ఆర్ టి లుగా మార్పు చేయాలని గురుకులం ఔట్ సోర్సింగ్ టీచర్లు కోరారు. మంగళవారం వారు సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి కి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. గిరిజన బిడ్డల అభివృద్ధిలో భాగస్వాముల మై అహర్నిశలు విధులను తూచ తప్పకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో సమానంగా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎక్కడ కూడా ఔట్ సోర్సింగ్ విధానంలో ఉపాధ్యాయులు అధ్యాపకులు లేరని అందుకు భిన్నంగా కేవలం గిరిజన సంక్షేమ గురుకులాల నందు మాత్రమే ఉపాధ్యాయులను అధ్యాపకులను ఔట్ సోర్సింగ్ విధానంలో కొనసాగిస్తున్నారన్నారు. 2021, 2022 సంవత్సరంలో కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాద్యాయులను కాంట్రాక్టు విధానం లోకి మార్పు చేశారని, అలాగే మోడల్ స్కూల్స్ నందు పని చేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు విధానం లోకి మార్పు చేశారని, అతి తక్కువ చాలీచాలని జీతాలతో మా కుటుంబాల పోషణ దుర్భరంగా ఉందని, తమను కూడా (సి ఆర్ టి లుగా) కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా మార్పు చేసి 2022 పిఆర్సి ప్రకారం జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.గత శనివారం నుండి తాము రాష్ట్రవ్యాప్తంగా విధులను బహిష్కరించి మా న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గాంధేయ మార్గంలో శాంతియుత నిరసనలు తెలుపుతున్నామని మా సమస్యలను ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తెలియజేసి మాకు న్యాయం జరిపించాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## తమడపల్లి, గుర్రపుశాల లో పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 19): మండలంలోని తమడపల్లి, గుర్రపుశాల గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, మినుము, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.వి.శేషరెడ్డి మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్న మినుము, శనగ మొక్కజొన్న, జొన్న, మిరప పంటలకు రైతు సోదరులే పంటల బీమా పథకం కింద డబ్బులను మీసేవ కేంద్రాలు లేదా సి ఎస్ సి సెంటర్స్ నందు డిసెంబర్ 15 లోపు ప్రీమియం కట్టి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ పథకం కింద రైతులుచెల్లించవలసిన ప్రీమియం ఎకరానికి మినుము 103, శనగ 368, మొక్కజొన్న 105 , జొన్న 60, మిరప 525రూపాయిలు చెల్లించాలని క్రాప్ ఇన్సూరెన్స్ కి నమోదు చేసుకునే రైతు సోదరులు తప్పనిసరిగా పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫోన్ నెంబర్ రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గర నుండి పంట నమోదు సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకొని ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని వివరించారు. అలాగే ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప లో కొమ్మ ఎండు తెగులు అధికంగా ఉండటం గమనించటం జరిగిందని ముందస్తు చర్యలో భాగంగా తెగులు సోకిన కొమ్మ భాగాలను త్రుంచి పొలం బయట వేయాలని తెలిపారు,అనంతరం నివారణకు ప్రోపినెబ్ 2గ్రా లేక డైఫెనకోనజోల్ 0.5 మి.లీ లేక అజాక్సిస్ట్రోబిన్ 1మి.లీ లేక పైరాక్యులోస్ట్రోబిన్ంమెటీరం 3గ్రా లేక ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ ం టెబుకొనజోల్ 0.8గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె..శేషా రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్. మాల్యాద్రి రెడ్డి , డి. ధనేశ్వర నాయక్, ఆయా గ్రామ సిబ్బంది షేక్ మస్తాన్ వలి, యం.మణి కుమార్ ,రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్19): పట్టణంలోని జీవన జ్యోతి కాలేజీ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్,ఈ వి ఈ టెస్టింగ్, ట్రాఫిక్, బాల్య వివాహాలు ఉద్యోగ మోసాల మీద పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిఐ కె.సురేష్ పాల్గొని విద్యార్థులకు, సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జీవన్ జ్యోతి కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది , పోలీసులు పాల్గొన్నారు.

## కొండేపల్లి, మిట్టమీదిపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 19): మండలంలోని కొండేపల్లి, మిట్టమీదపల్లి గ్రామాల యందు మంగళవారం మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనగ, మిరప పంట పొలాలను రైతులతో కలిసి సందర్శించారు.శనగ పంటలో ఎండు తెగులు గుర్తించి, శనగ పంటలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న, శనగ పంట బెట్టకు వచ్చిన, లేదా భూమిలో ప్యూజేరియం శిలీంద్ర ద్వారా వేరువ్యవస్థ నాశనం అవుతుందని, తద్వారా మొక్కకు నీరు, పోషకాలు అందవని తెలిపారు. దాని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెన్ డిజం ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. తదనంతరం కొండేపల్లి, మిట్టమీదిపల్లి గ్రామాల యందు గ్రామసభలు ఏర్పాటు చేసి రబీ పంటల యొక్క పంటల బీమా గురించి వివరించారు. హెచ్.ఓ రమేష్ ఈ కార్యక్రమంలో ఉద్యానవన పంటల గురించి ముఖ్యంగా మిరపలో ప్రస్తుతం వచ్చే కొమ్మ ఎండు తెగులు గురించి, దాని నివారణ చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కొండేపల్లి, మిట్టమీదిపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది హైమవతి, రమణి, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 19): మహిళల్లో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన గొప్ప నేత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని ప్రభుత్వ వైద్యశాల వైద్యులు ఆయేషా అన్నారు. మంగళవారం ఉదయం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ 107వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి మాట్లాతూ ప్రధానమంత్రిగా పనిచేసిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని, భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా మూడు సార్లు దేశానికి విశేషమైన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ప్రసన్నకుమారి,గంజి వీరయ్య ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు బివిస్ నారాయణరెడ్డి, దుగ్గి ముసల్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి, 60 మంది విద్యార్థులు,20 మంది పాఠకులు సభ్యత్వం తీసుకున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 19): పట్టణంలోని పదో వార్డు శర్మ వీధిలో వినాయక స్వామి దేవస్థానం దగ్గర విద్యుత్ స్తంభం ఉంది. వర్షాకాల సమయంలో ఈ స్తంభానికి విద్యుత్ ప్రవహిస్తుందని, ప్రమాదకరంగ ఉందని స్థానిక ప్రజలే ఇనుప స్తంభంకు ప్లాస్టిక్ పైపు తొడిగారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ ఈ స్తంభం తొలగించి సిమెంట్ స్తంభం వేయాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై వెంకటేశ్వర నాయక్




అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 19): జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య ఆదేశాల మేరకు కొమరోలు మండలంలో మంగళవారం స్థానిక ఆటో డ్రైవర్లకు ఎస్సై యం.వెంకటేశ్వర నాయక్ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ఆటోలలో అధిక మొత్తంలో ప్రయాణికులను తరలించకుండా నిబంధనలు పాటిస్తూ పరిమితంగా ప్రయాణికులను తరలించాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. ఇక పాఠశాలల విద్యార్థులకు కొరకు ఆటోలు నడిపేవారు జాగ్రత్త వహించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే వారికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు ఆటో సంబంధిత ధ్రువపత్రాలు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఎస్సై యం.వెంకటేశ్వర నాయక్ సూచించారు. ఈ కార్యక్రమలో కానిస్టేబుల్నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తర్లుపాడు లో పొలం పిలుస్తోంది



అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్19): తర్లుపాడు, మంగలకుంట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ కంది, మినుము పంటలలో యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు.కంది పంటలో మారుకా మచ్చల పురుగు లార్వా లేత ఆకుపచ్చ రంగులో ఉండి నల్లని మచ్చలు కలిగి ఉండుననిఈ పురుగు ఐదు దశల్లో పెరుగుతుందని, మొదటి 2 దశలలో మొక్కలను ఆశించి తినేస్తుందని తెలిపారు. తర్వాత దశలో లద్దె పురుగు ఆకులను, పూతను పిందెను, కాయలను అన్నిటిని గూడులా చేసి లోపలే ఉంటూ విత్తనాలను తిని కాయలను డొల్ల చేస్తుందని నివారణకు తొలి దశలోనే ఉన్నందున క్లోరి ఫైరిఫాస్ 2.5 మీ.లి లేక డైమిథియేట్ 2.0 మీలీ, తర్వాత దశలో ఇండాక్సీకార్బ్ 1 మీ.లి ం నోవల్యూరాన్ 1.0 మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని తెలిపారు.వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో గాలికుంటువ్యాధి మరలా సోకే అవకాశం ఉన్నందున, టీకాలు వేయించని రైతులందరూ పశువులకు వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యం.ఓబయ్య, మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర, గోవింద్ భాష, వెంకటేశ్వర్లు, రామయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు..రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



అగ్ని న్యూస్,రాచర్ల (నవంబర్ 19): జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు రాచర్ల మండలంలో గల స్పందన స్కూల్ నందు పిల్లలకి సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మైనర్ల ద్విచక్ర వాహనాలు నడిపిన యడల ఆ వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం నందు గిద్దలూరు రూరల్ సిఐ జే. రామకోటయ్య, రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కొమరోలు,ఇడమకళ్ళు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



అగ్నిన్యూస్,కొమరోలు(నవంబర్19): మండలంలో ఇడమకళ్ళు, కొమరోలు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె . రాజశ్రీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ కంది, శనగ సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. పూతదశలో ఉన్న కందిలో మారుక మచ్చల పురుగు ఎక్కువగా ఉన్నందున ఎకరాకు 400 మి.లీ క్లోరిపైరిఫాస్, 500 మి.లీ వేప నూనె కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. రెండో విడతగా ఎకరాకు 40 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 100 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేయాలని తెలిపారు.మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలని తెలిపారు ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో శనగ, మినుము, వరి, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని మీ-సేవ, సి ఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీవాకి నమోదు చేసుకోవాలని సూచించారు.ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ మిరప పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. రసం పీల్చుపురుగుల నివారణకు పసుపు నీలం రంగు, జిగురు అట్టలు పొలంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రబీలో సాగు చేసే ఎండుమిరపకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు.గ్రామ సభ అనంతరం కంది, శనగ మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కౌసర్, గ్రామ వ్యవసాయ సహాయకులు వర ప్రసాద్, నాన్సీ ఆర్నాల్డ్, రైతులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 19): డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఒంగోలు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశముల మేరకు గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గిద్దలూరు మండల%శీ% దంతరపల్లి గ్రామంలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. అనధికారికంగా మద్యం కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని దగ్గర ఉన్న 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అనధికారికంగా మద్యం అమ్మడం కలిగి ఉండడం చట్ట ప్రకారం నేరమని అతనిపై కేసు నమోదు చేయడమైనది.



# యశ్వంత్ స్కూల్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ నివారణపై అవగాహన



అగ్ని న్యూస్,బేస్తవారిపేట (నవంబర్ 19) జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బేస్తవారిపేట లో యశ్వంత్ స్కూల్ నందు పిల్లలకి సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు గురించి విద్యార్థులకుఅవగాహన కల్పించడం జరిగినది. మైనర్ల ద్విచక్ర వాహనాలు నడిపిన యడల ఆ వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం నందు బేస్తవారిపేట ఎస్సై రవీందర్రెడ్డి పోలీస్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కాపూర్ రోడ్ మీదుగా శబరిమల ప్రత్యేక రైలు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 19): శబరిమల యాత్రకు వెళ్ళే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం మార్కాపూర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా మచిలీపట్నం-కొల్లాం-మచిలీపట్నం మధ్య ప్రత్యేక రైళ్ళను దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు అని డి ఆర్ యు సి సి మెంబర్ ఆర్కేజి నరసింహం తెలిపారు. రైలు నెంబర్. 07147 మచిలీపట్నం-కొల్లాం ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు, డిసెంబర్ 23, డిసెంబర్ 30 తేదీలలో (సోమవారం) మచిలీపట్నం నుండి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి, సాయంత్రం 5:58 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్ కు చేరుతుందని, సాయంత్రం 6 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి, నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట, కోయంబత్తూర్, ఎర్నాకులం టౌన్ మీదుగా ప్రయాణించి, మరుసటి రోజు సాయంత్రం 06:35 గంటలకు కొట్టాయం,రాత్రి 07:27 గంటలకు చెంగనూరు, రాత్రి 09:20 గంటలకు కొల్లాం చేరుతుందన్నారు. తిరుగు ప్రయాణంలో, రైలు నెంబర్ 07148 కొల్లాం -మచిలీపట్నం ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు, డిసెంబర్ 25 మరియు జనవరి 1 తేదీలలో (బుధవారం) కొల్లాం నుండి తెల్లవారుజామున 02:30 గంటలకు, చెంగనూరు నుండి తెల్లవారుజామున 03:34 గంటలకు, కొట్టాయం నుండి తెల్లవారుజామున 04:05 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు ఉదయం 05:03 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్ కు చేరనుందని ఆయన తెలిపారు. ఉదయం 05:05 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 12 గంటలకు మచిలీపట్నం చేరనున్నదని పేర్కొన్నారు. 22 అధునాతన ఎల్ హెచ్ బి బోగీలతో నడిచే ఈ రైలులో, 1 ఏసి ఫస్ట్ క్లాస్-కం-ఏసి టూటైర్, 2 ఏసి టూటైర్, 3 ఏసి త్రీటైర్, 12 స్లీపర్, 2 జనరల్, 1 బ్రేక్ వ్యాన్, 1 పవర్ కార్ బోగీలు ఉండనున్నాయని ప్రయాణికులు అందరూ ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు దళిత విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



## జిల్లా కలెక్టర్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

అగ్నిన్యూస్,ఒంగోలు(నవంబర్ 19):ఒంగోలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు దళిత బాలుర కుటుంబాలని మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో పరామర్శించారు. ఒంగోలు శివారు ప్రాంతమైన కొప్పోలు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన కన్నె దారి రేష్మత్ తల్లిదండ్రులు బుజ్జి, పుష్పాంజలి, అలాగే వడ్డే వికాస్, అశ్విని కుమార్ల తల్లి వడ్డే కోటేశ్వరమ్మను వారి కుటుంబ సభ్యులను నేడు వారిల్ల కెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ఒంగోలు కొత్తపట్నం రోడ్డు పూర్తి గుంతల మయంగా మారిందని ఈ రోడ్లో ప్రయాణిస్తూ విద్యార్థులు అటుగా వస్తున్న నీళ్ల ట్యాంకర్ గుంతలను తప్పించబోయి విద్యార్థులు ఢీ కొట్టిందని అందువలన ఈ ప్రమాదం సంభవించి రెండు కుటుంబాలలో విషాదాన్ని మిగిల్చిందని ఈ రెండు కుటుంబాలు కూడా కూలినాలి చేసుకొని జీవించే పేద దళిత కుటుంబాలని వారి ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని ఒక్కొక్కరికి 10 లక్షలు చొప్పున ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం  తీసుకెళ్తుందని సైదా అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నీ కలిసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దళిత బాలుర కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఆర్థిక సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో  సంతనూతలపాడు, దర్శి అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకటకృష్ణారెరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ్డు సతీష్, గోరంట్ల కోటేశ్వరరావు, సుధీర్, భాష తదితరులు పాల్గొన్నారు.

## జాప్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

# సీనియర్ రిపోర్టర్ కి సత్కారం



అగ్ని న్యూస్,త్రిపురాంతకం( నవంబర్ 19):త్రిపురాంతకంలో జాప్ ఆవిర్భావ దినోత్సవాన్ని పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయ వృత్తి కున్న ప్రాముఖ్యతను, బాధ్యతలను జాప్ సీనియర్ నాయకులు బాబు వివరించారు. పాత్రికేయుల కోసం జాప్ చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు కోటయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పలువురురిపోర్టర్ లు పాల్గొన్నారు.



## సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి



అగ్ని న్యూస్ కంభం(నవంబర్ 19): జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నందు పిల్లలకి కంభం పట్టణ ఎస్సై బి నరసింహ రావు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహేలు, మహిళలపై జరుగుతున్న నేరాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కంభం పట్టణ సిఐ కె మల్లి కార్జున్, ఎస్సై బి నరసింహారావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు ఓబయ్య కు ఘన సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 19) : జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్కాపురం లో సీనియర్ జర్నలిస్టు పల్లా ఓబయ్య కు ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టు కుటుంబాల సంక్షేమం కోసం జాప్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు శివ కేశవ, నరేంద్ర,సత్యం, శ్రీనివాస్,వాసు,నాగార్జున, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రాణి వేషధారణలో అలరించిన విద్యార్థులు





అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 19): ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా పట్టణంలోని ఓం సాయి వికాస్ విద్యా నికేతన్ లో వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని లు ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మిని, ఎమ్మెల్యే మాతృమూర్తి నారాయణమ్మని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి. రాధారాణి, ప్రీ-ప్రైమరీ తరగతుల ఇంచార్జి ఉమా కుమారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)